సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way

ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తాం..

- అర్జీదారులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా భరోసా

3 లో

సంపుటి : 02 | సంచిక : 119 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 02.09.2025

6 నెలలుగా జీతాల్లేవ్..!

- మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అవస్థలు
- అప్పుల పాలు అవుతున్నమంటూ ఆవేదన

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోడల్ పాఠశాలల్లో ఒక భయానక దృశ్యం కనిపిస్తోంది. తరగతులు నడుస్తున్నా.. పాఠశాల ప్రాంగణంలో పనిచేసే సిబ్బంది మనసులో మాత్రం నిరాశ ముసురుకుపోయింది. ఆరు నెలలుగా జీతం రాకపోవడంతో వారి జీవితం కఠిన పరీక్షగా మారింది.

- మన చౌరాస్తా, భీమదేవరపల్లి

2 లో

కాలేశ్వరం జలాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి అభిషేకం

ఎల్కతుర్తి, మన చౌరాస్తా : కాలేశ్వరం జలాలతో తెలంగాణ తల్లి విగ్రహానికి పాదాభిషేకం నిర్వహించారు ఎల్కతుర్తి మండల బిఆర్ఎస్ నాయకులు. హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో జిలుగుల గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టుపై అవగాహన లేకుండా విమర్శలు చేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి వల్లే తెలంగాణ సస్యశ్యామలం అయింది. రెండు పిల్లర్లు కుంగిపోతే వాటిని మరమ్మతు చేయించుకోవాల్సింది పోయి, ప్రాజెక్టు నీటిని సమర్థవంతంగా వినియోగించకుండా సముద్రంలో వృథా చేశారు. ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం" అని అన్నారు. ఇకపై కాంగ్రెస్ నాయకులు కాలేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార వ్యాఖ్యలు చేయకూడదన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ మండల అధ్యక్షుడు యేల్తూరి స్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెవుల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల ప్రదీప్ కుమార్, దుగ్యానికి సమ్మయ్య, చెవుల కొమురయ్య, వేముల శ్రీనివాస్, వేముల సమ్మయ్య, బోయినపల్లి దేవేందర్‌రావు, బాబురావు, పెద్ది తిరుపతిరెడ్డి, రవి యాదవ్, కుక్కల చంద్రయ్య, రాజయ్య, తవటం తిరుపతి, తంగేళ్ల శ్రీనివాస్, బండి రమేష్, గూటం సమ్మి రెడ్డి, ఘనబోయిన రాజు, కుక్కల రాజు, దొంతి కృష్ణ రెడ్డి, శ్రీపతి సంపత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా అవస్థలు

- **మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది జీతాల్లేవ్**
- **అప్పుపాలవుతున్న ఉద్యోగులు**

ప్రిన్సిపాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మోడల్ పాఠశాలల్లో ఒక భయానక దృశ్యం కనిపిస్తోంది. తరగతులు నడుస్తున్నా.. పాఠశాల ప్రాంగణంలో పనిచేసే సిబ్బంది మనసులో మాత్రం నిరాశ ముసురుకుపోయింది. ఆరు నెలలుగా జీతం రాకపోవడంతో వారి జీవితం కఠిన పరీక్షగా మారింది. కంప్యూటర్ ఆపరేటర్లు, పీఈటీలు, అటెండర్లు, వాచ్‌మెన్లు వీరంతా ప్రతిరోజూ పిల్లల విద్య కోసం, పాఠశాల క్రమ శిక్షణ కోసం శ్రమిస్తూనే ఉన్నారు. అయితే వారి కష్టానికి తగిన ప్రతిఫలం మాత్రం ఆగిపోయింది. కాస్త చిన్న జీతమే అందుతున్నా దానితోనే కుటుంబాన్ని పోషిస్తూ బతుకుతూన్న వీరు, ఆరు నెలలుగా ఆ జీతం కూడా రాకపోవడంతో అవస్థలు పడుతున్నారు.

ఒక్కొరిది.. ఒక్కో వ్యథ..

ఒకరి ఇంట్లో పాఠశాలకు వెళ్లే బిడ్డల చదువు ఫీజులు నిలిచిపోయాయి. మరొకరి ఇంట్లో ఇంటి అద్దె చెల్లించలేక గృహ యజమాని తలుపు తట్టుతున్నాడు. ఇంకొకరి దగ్గర ఇంట్లో మందులు కొనివ్వలేక పెద్దలు బాధపడుతున్నారు. రోజువారీ రవాణా ఖర్చుకే డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నది వారి వేదన. కొందరు అప్పులు చేసి కూరగాయలు, బియ్యం తెచ్చుకుంటున్న పరిస్థితి. ఇక పరిస్థితి ఇలా కొనసాగితే సాధ్యం కాదన్న ఆవేదనతో సెప్టెంబరు ఒకటి నుంచి జీతాలు అందే వరకు పాఠశాలకు హాజరు కాకుండా నిరసన తెలపాలని నిర్ణయించారు. ఇది మోడల్ పాఠశాలల పనితీరుపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఎందుకంటే ప్రతి పాఠశాలలో సగటున ఏడు వందల మంది విద్యార్థులు చదువుతుండగా, వారిని చూసుకునేందుకు ఒక్క శారీరక విద్యా దర్శకుడు, ఒక్క కంప్యూటర్ ఆపరేటర్, ఒక్క అటెండర్, ఒక్క కాపలాదారు మాత్రమే ఉన్నారు. వీరు లేకపోతే పాఠశాల దిన చర్యలు సక్రమంగా సాగడం కష్టమే. విద్యార్థుల భవిష్యత్తు బారిన పడుతుందేమో అన్న ఆందోళన తల్లిదండ్రులలో వ్యక్తమవుతోంది. పిల్లల చదువులో అంతరాయం కలగకుండా చూడాలని, వెంటనే జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వేతనం అందించండి..

మోడల్ పాఠశాలల సిబ్బంది గళం ఒక్కటవుతోంది. మా వేతనం మాకు అందించండి. మా జీవితం గాడినపడేలా చేయండి.

- లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్

అప్పులు చేస్తున్నాం..

నేను 11 ఏళ్లుగా పనిచేస్తున్నా. ఆరు నెలలుగా వేతనాలు రాకుంటే కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. మా వేతనం అందించి కష్టాలను తీర్చాలి. జీతం రాక రవాణ చార్జీలకు అప్పులు చేయాల్సి వస్తుంది.

- రాములు, అటెండర్

జీతం బకాయిలు ఇవ్వాలి

ఎవరైనా సరే ఏ పనిచేసినా జీతం కోసమే పనిచేస్తారు. మాకు ఆరు నెలలుగా జీతం రావడం లేదు. ఇల్లు గడవడమే కష్టంగా ఉంది. పాఠశాలకు రావాలంటే రవాణా చార్జీలు పెట్టుకునే పరిస్థితిలో లేము.

- దేవేంద్ర, పీఈటీ

సీపీ క్యాంపులో ప్రత్యేక లాంజ్

హనుమకొండ, మన చౌరాస్తా : వరంగల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపీని కలిసేందుకు వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గది (లౌంజ్)ని ఏర్పాటు చేశారు. ఈ గది సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. సందర్శకులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ లౌంజ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఇందులో కూర్చునే సౌకర్యాలు, తాగునీటి సదుపాయం, పత్రికలు వంటి అవసరమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ప్రజలు పోలీస్ కార్యాలయానికి వచ్చే సందర్భంలో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ లౌంజ్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, డేవిడ్ రాజు తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ రాంకిషన్

హనుమకొండ, మన చౌరాస్తా : పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అన్ని శాఖల ఉద్యోగ ఉపాధ్యాయ గెజిటెడ్ అధికారులు, పెన్షనర్లు,కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, నాలుగో తరగతి ఉద్యోగులు డ్రైవర్ సంఘాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గజ్జల రాంకిషన్ మాట్లాడుతూ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ కొనసాగించాలని కోరారు. కన్వీనర్ మణికుమార్ మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగి హక్కుఅని, సేవ చేస్తానని వచ్చిన పాలకులకు పెన్షన్ వస్తుందని,30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగికి పెన్షన్ లేకపోవడం దుర దృష్టకరం అన్నారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా చైర్మన్ ఆకుల రాజేందర్, టీజీవో వరంగల్ జిల్లా అధ్యక్షుడు రామ్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన రావు, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, ట్రెసా జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్, కార్యదర్శి సృజన్ ప్రసాద్, టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గంగాధర్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్, టీఆర్టీఎఫ్ అధ్యక్షుడు వడ్డే కిషన్, పీఆర్టీయూ కార్యదర్శి నామోజు శ్రీనివాస్, టీఎన్జీవో జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ నాగరాజుకు ఆర్థిక సాయం

హనుమకొండ, మన చౌరాస్తా : అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్ట్ పల్లెబోయిన నాగరాజుకు మెపారూ. లక్ష ఏడు వేల ఆర్థిక సాయం అందజేసింది. రాజకీయాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న జాతి బిడ్డలకు మెపా ఎల్లవేలా తోడుగా ఉంటుందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ, హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. హనుమకొండ జిల్లా స్నేహనగర్ కు చెందిన జర్నలిస్ట్ పల్లెబోయిన నాగరాజు ముదిరాజ్ గాల్ బ్లాడర్ స్టోన్ ఇన్ఫెక్షన్ తో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందాడని తెలిపారు. ఇందుకు రూ.4 లక్షల పైన ఖర్చు అయిందని తెలుసుకున్న ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ (మెపా) రాష్ట్ర కమిటీ, హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగరాజును పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర సలహా దారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, మెపా వ్యవస్థాపక సభ్యులు బోనాల రమేష్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, ఉపాధ్యక్షుడు పొన్నం రాజు, గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల విజేందర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు సంకెళ్ల శ్రీధర్, పోలుదాసరి రాము, బైరీ సోమన్న ముదిరాజ్, బోడ రంజిత్, ఒద్దుల హరీష్, కట్ల విజయ్, పిట్టల రాజు, మిట్టపల్లి సాంబయ్య, కాజీపేట బాబన్న, గోనెల సాగర్, గోనెల దేవేందర్, పిట్టల దినేష్, బాలబోయిన సంతోష్, గోనెల సాయి రామ్, నర్ర శివాజీ, సుధాకర్, విక్రమ్, సూరి పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తు పరిష్కరిస్తాం..

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

జనగామ, మన చౌరాస్తా : ప్రజల నుంచి ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తామని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు బెన్షాలోమ్, పింకేష్ కుమార్ తో కలసి ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి 69 దరఖాస్తులు స్వీకరించారు.

నర్మెట్ట మండలం నర్మెట్ట గ్రామానికి చెందిన 14 సంవత్సరాలు గల దేవర దృవిత్ రెడ్డి తన దరఖాస్తు అందిస్తూ తన తల్లి చనిపోయిందని, తండ్రి పట్టించుకోవడం లేదని తనకు చదువుకునేందుకు సోషల్ వెల్ఫేర్ గురుకులం లోసీటు ఇప్పించగలరని విజ్ఞప్తి చేశారు.

జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన మిదవక సునీత తాను కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నానని ఉండేందుకు ఇల్లు కూడా లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నీడ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామానికి చెందిన జస్విక తండ్రి యాదగిరి తాను ఆత్మకూరు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నానని పాలకుర్తి లో గాని, నర్మట లో గాని గురుకులంలో సీటు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

జనగామ మున్సిపల్ పరిధికి చెందిన సంఘు వెంకటేష్ తన దరఖాస్తు అందిస్తూ తనకు ఇంటి చుట్టూ నీరు నిలుస్తున్నందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సమస్యను పరిష్కరించాల్సిందిగా దరఖాస్తు అందించారు.

తరిగొప్పుల మండలంలోని అక్క రాజు పల్లి గ్రామానికి చెందిన పుష్ప భర్త కృష్ణయ్య తన దరఖాస్తు అందిస్తూ భర్త చనిపోయారని నలుగురు కుమార్తెలతో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నానని కూలి పనులపై జీవిస్తున్నందున తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డీఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏ.వో శ్రీకాంత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

48 మంది సర్వేయర్లకు ధ్రువీకరణ పత్రాలు

కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్ లో సర్వేయర్ గా శిక్షణ పొంది అర్హత సాధించిన సర్వేయర్లకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అదనపు కలెక్టర్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, సర్వే శాఖ ఏడీ మన్యం కొండ, సర్వేయర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : బీఆర్ఎస్

కొమురవెల్లి, మన చౌరాస్తా : కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిష్టియన్, యంబీసీ, ఈడబ్లూఎస్ వర్గాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారికి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ డిమాండ్ చేశారు. కొమురవెల్లి మండలం నుంచి 1015 దరఖాస్తులు చేసుకున్న ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేటగిరి వారీగా విభజించి యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు 50 వేల నుంచి 4 లక్షల వరకు రాయితీ రుణాలను ఎస్సీ, ఎస్టీ, ఈబిసి, యంబిసి, మైనార్టీ, ఈడబ్లూఎస్, క్రిష్టియన్, వర్గాలకు మోసపూరితమైన హామీ ఇచ్చి మర్చిపోయారు అని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకం రుణాలు అందజేయడం అప్పుడూ, ఇప్పుడూ అంటూ ఆర్భాటాలు చేయడం తప్ప అమలు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే యూత్ కమిషన్ ఏర్పాటు చేసి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు అని,నిరుద్యోగ యువతకు కూడా 4,000 నిరుద్యోగ భృతి ఇవ్వలేని అసమర్థత పాలన చేస్తున్నారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చదరపల్లి నర్సింగరావు, గజ్జె వెంకటేష్, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు కోసం వినతి

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల మండలంలోని చుంచనకోట గ్రామం నుండి వీరన్నపేట పత్తి మిల్లు మెయిన్ రోడ్ స్టేజి వరకు బీటీ రోడ్ నిర్మాణం చేపట్టాలని రెండు గ్రామాల సీపీఎంపార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో సీపీఎం మండల పార్టీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్ సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కి మెమోరండాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ఈ మట్టిరోడ్ని బీటీ రోడ్డుగా మార్చాలని రెండు గ్రామాల ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిధులను కేటాయించి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి కరీం, కొన్నబోయిన సిద్ధులు, బైర లింగం, సుర్నా శ్రీశైలం, వడ్ల కొండ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

Varsha Digitals
8555800812
ఈ-పేపర్ డిజైనింగ్ చేయబడును.

కొండా లక్ష్మణ్, నల్ల నరసింహులు
విగ్రహాలు ఏర్పాటు చేయాలి

జనగామ, మన చౌరాస్తా :

జనగామ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ, నల్ల నరసింహులు విగ్రహాలను ఏర్పాటు చేయాలని పద్మశాలి అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) కోరింది. ఈ మేరకు పోపా సభ్యులు సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ రిజ్వన్ బాషాకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం జనగామ పోపా అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కడవెండి ముద్దుబిడ్డ నల్ల నరసింహులు, తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నల్ల నరసింహులు కుమార్తె చింతకింది అరుణ, పోపా గౌరవ అధ్యక్షుడు మచ్చ బాలనర్సయ్య, జనగామ పోపా ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల

సతీష్, సహాయ కార్యదర్శి నల్ల ఆంజనేయులు, పోపా మాజీ ప్రధాన కార్యదర్శి నల్ల యాదగిరి, సొసైటీ డైరెక్టర్ కుందారపు బైరునాథ్, సామల పరమేశ్వర్, చింతకింది మురారి తదితరులు పాల్గొన్నారు.

బాణాపురం ఆలయంలో
ఘనంగా నవరాత్రులు

జనగామ, మన చౌరాస్తా : బాణాపురం అయ్యప్ప స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల్లో సోమవారం గణపతికి అత్యంత శక్తివంతమైన సహస్ర మోదక గణపతి హోమం, ఏక విశాంతి కలశపూజ, పంచామృత అభిషేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు బిజ్జాల నవీన్ కుమార్ గుప్త, దేవాలయ చైర్మన్ రామిని శ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకులు కాసోజు రాజేశ్వర ఆచార్యులు, కందుకూరి నాగరాజు, గంటా రగోతం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాళ్ల మధు, గంధి వేణు, శర్వీరాల ఉపేందర్, వలబోజు కిషోర్, బండారు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆశవర్కర్ల చలో హైదరాబాద్

బచ్చన్నపేట, మన చౌరాస్తా : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు చలో హైదరాబాద్ కి పిలుపునిచ్చారు ఆశా వర్కర్లు. ఈ సందర్భంగా మండల ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు

మంజుల మాట్లాడుతూ తమ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఆశా వర్కర్ల చలో హైదరాబాద్ కార్యక్రమం యొక్క డిమాండ్స్ ను తెలియజేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్ డ్ వేతనం నిర్ణయించాలని కోరారు. అలాగే, 50 లక్షల ఇన్సూరెన్స్ చేయించాలని, రూ.50 వేలు ఖర్చులు, ప్రమోషన్లు, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీటిని తక్షణమే అమలు చేయకపోతే,ఆశా వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం దగ్గర ధర్నా చేపట్టనున్నామని పేర్కొన్నారు. ఆశా వర్కర్ల యూనియన్ చలో హైదరాబాద్ కి పిలుపునివ్వడంతో పోలీసులు ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. దీంతో ఎక్కడికక్కడ ఆశా వర్కర్లను అరెస్ట్ చేస్తున్నారు. ఉదయం నుంచే ఎవరు సమ్మెలో పాల్గొనకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. బచ్చన్నపేట నుంచి బయలుదేరిన ఆశ వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హైదరాబాద్ లో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఎలాంటి నిరసనలకు పర్మిషన్ లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో అనిత, సంధ్య, అరుణ, శారద, మల్లిక, పద్మ, గంగం అనిత, కనకధార, కావ్య తదితరులు పాల్గొన్నారు.

గణపతికి గరిక పూజ

జనగామ, మన చౌరాస్తా : జనగామలోని అంబేద్కర్‌నగర్ టీం యువశక్తి వారియర్స్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా సోమవారం వినాయకుడికి సహస్ర నామములతో గరిక పూజ నిర్వహించారు. కార్యక్రమంలో టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్, కాదునూరి హరీశ్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్డాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెర్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, దేగల శ్రీకాంత్, వడ్డాలపు దీపక్, వడ్డాలపు కార్తీక్, వడ్డాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, పెద్ది రాజు, వడ్డాలపు నితీష్, అజయ్, వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నం వాసు, వడ్డాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్, పేర్ని స్వరూప రామాంజనేయులు, అర్చకులు మయోజు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ
దిష్టిబొమ్మ దహనం

చేర్యాల, మన చౌరాస్తా : నరేంద్ర మోడీ మాతృమూర్తిపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీజేపీ భగ్గమంది. చేర్యాల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్, పట్టణ అధ్యక్షుడు కర్కా తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీహార్ లో జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తవుట బాలరాజ్ పట్టణ కార్యదర్శి ఫంగ సిద్ధిలింగం, సత్య వర్ధన్ కాటం సురేందర్, కురారం బాల నరసయ్య, ఈది రెడ్డి,మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, కేతోజు చంద్రశేఖర్ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల మనీష్, మండల కార్యదర్శి పోలోజు రవి చారి, గుడ్ల అంజయ్య, వెలుగల వినయ్ కుమార్, ఉట్లపల్లి సురేష్, రవీందర్ రెడ్డి, మారబోయిన మహేష్, కేతోజు సాయికుమార్ చారి, చిన్నమల్ల రాజు, గుంటి రాములు, బిట్ల వెంకటేష్ ,ఖాత నాగరాజు, ఆవుల నవీన్, ఆవుల సందీప్, దేవులపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.